క్లుప్తంగా

సన్మానం



ఖానాపురం: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు హరిబాబు, మాజీ మండల అధ్యక్షుడు వెంకట ప్రసాద రావులను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలగందుల రాజు మాట్లాడారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గెలుపునకు కృషి చేశారంటూ జగన్మోహన్‌రెడ్డి, హరిబాబు, వెంకట ప్రసాదరావులను అభినందించారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రజలకు చేరేలా చూడాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు శాఖమూరి ముఖేష్, విద్యాసాగర్‌రావు, సాగర్‌రావు, శ్రీనివాస్, నర్సింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి శుభాకాంక్షలు



రాయపర్తి : పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా యశస్వినిరెడ్డిని మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రవీందర్‌రెడ్డికి ఎమ్మెల్యే సూచించారు.

కేఆర్.నాగరాజును కలిసిన నాయకులు



పర్వతగిరి: తెలంగాణ అసెంబ్లీ వద్ద ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్లే ముందు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, లాయర్ శేఖర్‌రావు పాల్గొన్నారు.

టీపీఎస్ మండల అధ్యక్షుడిగా నర్సయ్య



పర్వతగిరి: తెలంగాణ అంబేద్కర్ సంఘం (టీపీఎస్) మండల అధ్యక్షుడిగా మండలంలోని సోమారం గ్రామానికి చెందిన తాటికాయల నర్సయ్య నియమితులయ్యారు. ఈ మేరకు నర్సయ్యకు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా తాటికాయల నర్సయ్య మీడియాతో మాట్లాడారు. మండలంలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



ఖానాపురం: మండలంలోని మంగళవారిపేటలోని ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కోసం రేషన్ డీలర్ తేజావత్ కృష్ణ రూ.5,016లు విరాళం అందజేశారు. ఆయన విరాళం డబ్బును ఆలయ కమిటీ చైర్మన్ తొట్ల వెంకన్నకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకన్న మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు విద్యార్థుల ఎంపిక



నల్లబెల్లి : రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు నల్లబెల్లిలోని శ్రీవిద్యానికేతన్ విద్యార్థులు కె.సమర్థసాయి, పెంతల అంజలి ఎంపికైనట్లు శ్రీఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగబోయిన రవి తెలిపారు. నర్సంపేట మండలం మాదన్నపేటలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పోటీల్లో వారు ప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ బుచ్చన్న, ప్రిన్సిపాల్ సుధాకర్, పీఈటీ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : కేక్ కట్ చేస్తున్న రంజిత్‌రెడ్డి, తదితరులు



దుగ్గొండి: గిర్నిబావిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



సంగెంలో..



నర్సంపేట : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు





పర్వతగిరి : కల్లెడలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నర్సంపేట : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి ఆధ్వర్యంలో ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడారు. దేశ అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుల్లో ఒకరని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా బాధ్యులు, విద్యార్థి యువజన బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, కల్లెడలో నాయకులు కేక్ కట్ చేశారు. పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, పీఏసీఎస్ డైరెక్టర్ జూలపెల్లి గంగాధర్‌రావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పిన్నింటి సునీల్‌రావు, జూలపల్లి సురేందర్‌రావు, కంటెం సుధాకర్, యువ నాయకులు జూలపెల్లి మనోజ్ రావు, పోకల శంకర్, వంగ సాయికృష్ణ, కుసుం ప్రవీణ్, గొలుసుల రాజు, కనకరాజు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇల్లంద, కొత్తపల్లి తదితర గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో నాయకులు సమ్మెట సుధీర్, అప్సర్, వడ్లకొండ ఎల్లాగౌడ్, వడ్లకొండ శ్రీనివాస్, చిదరాల కుమారస్వామి, కొండేటి బాలకృష్ణ, నల్లతీగల రవీందర్, బూర అశోక్‌గౌడ్, నాగుల గాని శ్రీనివాస్, శివాజీ, రాములు, రవి, బ్రహ్మచారి, బచ్చన్న, సారంగపాణి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి కేక్ కట్ చేశారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు చిదురాల రజితరాజు, గూడ సంపత్‌రెడ్డి, సర్పంచ్ ఇండ్ల రవికుమార్, ఉపసర్పంచ్‌లు బండి రాధిక, దబ్బెట సారంగం, వర్కింగ్ ప్రెసిడెంట్, మెట్టుపల్లి రమేష్, అచ్చ నాగరాజు, పులి సాంబయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆగపాటి రాజు, తీగల రాజేష్ పాల్గొన్నారు.

పల్లారుగూడలో...

పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి, ఉపాధ్యక్షుడు చారి, నాయకులు కొక్కొర్ల మల్లేశం, బొమ్మల కట్టయ్య, బాబు, కుమారస్వామి, చందు, ఆనందం, శ్రీకాంత్, రాజిరెడ్డి, రజనీకాంత్, మాలోత్ సోమ్ములు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం: మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు యడ్ల బిక్షంరెడ్డి, వీరమనేని సాగర్‌రావు, రత్నాకర్‌రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలగందుల రాజు, వెంకటప్రసాదరావు, రాములు, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.

నల్లబెల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్‌సింగ్, నాయకులు బేతి భరత్, బత్తిని మహేష్, కృష్ణ, సుధాకర్, బాబు, ఇంద్రారెడ్డి, రాంలాల్, సమ్మక్క, ప్రభాకర్, అఖిల్, రాజు, మధు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్‌లు సర్పంచ్ సిద్దన రమేష్, తప్పెట రమేష్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మంద యాకయ్య, మంచాల సదయ్య, తాళ్లపెల్లి నర్సయ్య పాల్గొన్నారు.

దుగ్గొండి: మండలంలోని గిర్నిబావిలోని పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, ఎడెల్లి శ్రీనివాసరెడ్డి,మట్ట రాజు, జయరాం, పాదిల నరేష్, భరత్‌రెడ్డి, ఇంగోలి రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మాచర్ల ప్రభాకర్, ముద్రబోయిన వెంకన్న, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణమాచార్యులు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మచ్చ నీలయ్య, కోతి వీరన్న, మచ్చ రమేష్, బండి కుమార్, వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ: మండలంలోని పలు గ్రామాల్లో సోనియాగాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

నెక్కొండ: స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో సోనియాగాంధీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సోనియాగాంధీ కల సాకారమైందని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, నాయకులు సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, చల్లా శ్రీపాల్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, బండి శివకుమార్, రాచకొండ రఘు, ఈదునూరి దిలీప్, సింగం ప్రశాంత్, ఈదునూరి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురంలో..



చెన్నారావుపేటలో..



నర్సంపేట : క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



గీసుకొండ : కోనాయిమాకుల క్రాస్ రోడ్డులో..



రాయపర్తిలో..



నల్లబెల్లి : కేక్ కట్ చేస్తున్న నాయకులు



వర్ధన్నపేట : పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



వర్ధన్నపేట : కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఫ్రీ జర్నీతో మహిళల్లో ఆనందం

● యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ

నెక్కొండ : ఫ్రీ జర్నీతో మహిళల్లో ఆనందం నెలకొంది. మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సుల్లో శనివారం ఉచిత ప్రయాణానికి వచ్చిన మహిళలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్ మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తుందని చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సింగం ప్రశాంత్, ఈదునూరి దిలీప్, మోతె విక్కీ, అబ్బదాసు గౌతమ్, అరూరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో పెరిగిన మహిళల సంఖ్య

పర్వతగిరి : స్థానిక బస్టాండ్‌కు మహిళల రాక పెరిగింది. పేద, మధ్య తరగతి మహిళలు పెద్ద సంఖ్యలో బస్టాండ్‌కు చేరుకుని ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారు.



నెక్కొండ : స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

పూర్తిస్థాయిలో అనుమతించాలి

ఖానాపురం : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అన్ని రకాల బస్సుల్లో పూర్తిస్థాయిలో అనుమతించాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేశ్ డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మహాలక్ష్మి పేరుతో ఉచిత ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. లగ్జరీ, సూపర్ లగ్జరీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణాన్ని అనుమతించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ పురుషులకు సైతం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాలను కొనసాగించాలి

● మండల సభలో పలు తీర్మానాలు

ఖానాపురం: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళితబంధు, బీసీబంధు, యాంత్రీకరణ, తదితర సంక్షేమ పథకాలను కొనసాగించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఏఓ శ్రీనివాస్ నివేదికలు వినిపించగా యాంత్రీకరణ పథకం నిధులు పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని కోరగా ఎంపీటీసీలు తీర్మాణం చేశారు. పంట నష్టపరిహారంలో జరిగిన అవకతవకలపై విచారణ చేయాలని, అక్రమంగా ఇచ్చిన వ్యవసాయ అధికారులపై విచారణ చేసి సస్పెండ్ చేయించాలని సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ ప్రకాశ్‌రావు డిమాండ్ చేయగా దీనిపై ఎంపీటీసీలు తీర్మాణం చేయగా ఆమోదించారు. పాకాలకు గోదావరి జలాలు వచ్చాయని, యాసంగిలో పూర్తిస్థాయిలో సాగుకు అనుమతించాలని సర్పంచ్ బాలకిషన్ కోరారు. ఈనెల 15 లోపు యాసంగి మొత్తం పూర్తి చేయాలని ఎంపీపీ ప్రకాశ్‌రావు కోరగా ఎంపీటీసీలు తీర్మాణం చేసి ఆమోదించారు. మిచాంగ్‌తో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని సర్పంచ్ ప్రవీణ్ ఏఓకు స్పష్టం చేశారు. నష్టపోయిన పంటలపై ఎందుకు సర్వే చేయలేదని ఎంపీపీ ప్రశ్నించగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదని ఏఓ సమాధానమిచ్చారు. ఆదేశాలు వచ్చే వరకు ఆగకుండా పంటలను పరిశీలించాలని సర్పంచ్ బాలకిషన్ కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్‌పై ఏఈ మౌనిక నివేదిక చదుతుండగా సర్పంచ్ కాస ప్రవీణ్ మాట్లాడుతూ తనచేత బలవంతంగా పనులు చేయించారని, ఏళ్లు గడుస్తున్నా బిల్లులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. బిల్లులు ఇవ్వకుంటే అధికారులను పనులు చేయనీయమని హెచ్చరించారు. విద్యుత్ శాఖ ఏఈ సంపత్ నివేదిక చదవగా ఉచిత యూనిట్లపై తెలపాలని ఎంపీపీ, సర్పంచ్‌లు ప్రశ్నించడంతో ఇప్పటివరకు విధి విధానాలు రాలేదని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో ఆగిపోయిన పనులు పూర్తి చేయించాలని అధికారులకు ఎంపీపీ సూచించారు. అనంతరం పలు శాఖలపై సమీక్షించారు. సమావేశంలో ఎంపీడీఓ సుమణవాణి, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, ఎంపీఓ రవి, సర్పంచ్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



ఏఈ మౌనికపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సర్పంచ్



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

బాధిత రైతులను ఆదుకోవాలని ధర్నా



ఆర్డీఓ కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట: మిచౌంగ్ తుపానుతో వరి, మొక్కజొన్న, మిరప పంటలు నష్టపోయిన నర్సంపేట డివిజన్ పరిధిలోని వివిధ మండలాల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిరర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయ ఉద్యోగికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి రాజేందర్ మాట్లాడారు. రైతులు వడగండ్ల వానలు, తుపాన్లు, తదితర విపత్కర పరిస్థితులతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన తుపాను బాధిత రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు పంటల నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించడంలో చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, భోగి సారంగపాణి, భీమగాని మల్లయ్య, సాంబయ్య, వీరస్వామి, రవి, మాచర్ల విజయ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మహబూబాబాద్ రూరల్: ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మహబూబాద్ మండలంలోని పర్వతగిరి గ్రామ శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు, స్థానికులు, బాధితుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ గ్రామానికి చెందిన వల్లందాసు నిశాంత్ మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు మండలంలోని ముంగిమడుగులోని బంధువుల ఇంటికి వెళ్లి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తున్నాడు. మండలంలోని పర్వతగిరి గ్రామ శివారులో రహదారిపై ధాన్యం రాశులుగా పోసిన విషయాన్ని అతడు గుర్తించలేదు. ద్విచక్ర వాహనం ధాన్యం రాశిపైకి దూసుకువెళ్లి అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో నిశాంత్‌కు తలకు తీవ్ర గాయాలు కాగా గుర్తించిన స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. అతడికి చికిత్స అందించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

కారు ఢీకొని ట్రాక్టర్ బోల్తా

గీసుకొండ : మండలంలోని వరంగల్–నర్సంపేట రహదారిలోని ఎస్ఎస్ గార్డెన్ సమీపంలో నర్సంపేట వైపు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను సాయంత్రం ఢీకొట్టింది. మరియపురం గ్రామానికి చెందిన కొడగాని వినోద్‌కుమార్ ట్రాక్టర్‌ను డీజిల్ పోయించేందుకు తీసుకెళ్తుండగా శనివారం సాయంత్రం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ట్రాక్టర్ బోల్తా పడగా డ్రైవర్‌తోపాటు అందులో ప్రయాణిస్తున్న మహిళకు స్వల్ప గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.

అనారోగ్యంతో నిట్ ఉద్యోగి మృతి

కాజీపేట రూరల్: కాజీపేట దర్గా శాంతినగర్‌కు చెందిన నిట్‌లో సీనియర్ కేర్ టేకర్ మంతుర్తి చేరాలు (55) అనారోగ్య సమస్యల బాధపడుతూ శనివారం మృతి చెందారు. చేరాలు మృతదేహాన్ని నిట్ శానిటరీ రిటైర్డ్ సూపర్‌వైజర్, టీడీపీ వరంగల్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బర్ల యాకూబ్, నిట్ ఉద్యోగ సంఘాల నాయకులు తాళ్ల పోశాలు, అజీజ్‌ఖాన్, కుమారస్వామి సందర్శించి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాబోయ్ కుక్కలు..

చెన్నారావుపేట: మండలంలో శునకాలు రెచ్చిపోతున్నాయి. పలు కాలనీలు, వీధులు, ప్రధాన రహదారుల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతూ జనాన్ని బెంబేలెత్తిస్తున్నాయి. వాటిని నియంత్రించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని చెన్నారావుపేట గ్రామానికి చెందిన బండి నర్సమ్మ, ఎల్లాయగూడెం గ్రామ శివారులోని మాధవనగర్ కాలనీకి చెందిన గాదె బంటిని శనివారం కుక్కలు కరిచాయి. వారికి తీవ్రగాయాలయ్యాయి. రాత్రి వేళల్లో ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు పిల్లలు, పెద్దలు జంకుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని కుక్కలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

వారానికి 10 కంటే ఎక్కువే

మండలంలోని ఉప్పరపల్లి, లింగగిరి, కోనాపురం, జల్లి, చెన్నారావుపేట, ఎల్లాయగూడెం, పాపయ్యపేట, సూరుపల్లి గ్రామాల నుంచి వారానికి సుమారు 10 మంది చొప్పున కుక్క కాటుకు గురై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వ్యాక్సిన్ కోసం వెళ్తున్న దుస్థితి నెలకొంది. ప్రతినెలా దాదాపు 40 మందికి పైగా కుక్క కాటుకు గురౌతున్నారు.



కోనాపురం రోడ్డుపై ఉన్న శునకాలు

భయంగా ప్రయాణం



రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయంగా ఉంది. గ్రామాల్లోకి వెళ్లగానే కుక్కలు గుంపులుగా దాడి చేస్తున్నాయి. భయంతో వాహనం మీద నుంచి కిందపడి ప్రమాదాల బారిన పడతామనే భయంతోనే ప్రయాణం చేస్తున్నాము. కుక్కలను అదుపు చేయాలి.

– కేతిడి జైపాల్‌రెడ్డి, గ్రామస్తుడు

రోడ్లపై విచ్చలవిడిగా కుక్కలు



రోడ్లపై కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. ఇటీవల కుక్కల సంఖ్య భారీగా పెరిగింది. గ్రామస్తులను కరుస్తున్నాయి. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లుతున్నాము.

– కుండె మల్లయ్య, సర్పంచ్ చెన్నారావుపేట

వ్యాక్సిన్ వేసుకోవాలి



ఏ జంతువు కరిచినా (కోతి, కుక్క,) సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి వ్యాక్సిన్ వేసుకోవాలి. జంతువు కరిచినప్పుడు రక్తస్రావం జరిగితే వైద్యుల సూచనల ప్రకారం యాంటీ రేబీస్ వ్యాక్సిన్, టీటీ వేయించుకోవాలి. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. నాటు వైద్యానికి వెళ్లకూడదు.

– డాక్టర్ వెంకటరమణ, జిల్లా వైద్యాధికారి

అయ్యప్పమాలధారుల పాదయాత్రను విజయవంతం చేయాలి



మండల కేంద్రంలోని శివాలయంలో అయ్యప్ప స్వాములు

రాయపర్తి: ఈనెల 11న పాలకుర్తి వరకు తలపెట్టిన అయ్యప్ప స్వాముల పాదయాత్రను విజయవంతం చేయాలని గురుస్వాములు కోరారు. మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. ఉదయం 6 గంటలకు మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి పాదయాత్ర ఉంటుందని చెప్పారు. అయ్యప్ప స్వాములతోపాటు భగవత్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309
పి.చంద్రశేఖర్ (A.C.O) : 8074606274